www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం 20 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 319 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవాసులు పాటుపడాలి

- టోక్యో నగరం లో "జపాన్ తెలుగు సమాఖ్య " సమావేశం లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి




(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19:** "తెలంగాణకు పరిశ్రమలు రావాలి. పెట్టుబడులు పెరగాలి. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం" అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.జపాన్ దేశ పర్యటనలో భాగంగా టోక్యో నగరంలో 'జపాన్ తెలుగు సమాఖ్య' ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా చెప్పారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఎంతో ఉంటుందని అన్నారు.న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో 2 లో..




## తెలంగాణ యువత కు ఇంటర్నేషనల్ జాబ్స్ రావాలి
### - సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19:** తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించేందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని "తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ సంస్థలతో విజయవంతమైన చర్చలు జరిపింది.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, 2 లో..

## పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



2 లో..

## బిజెపితో లో పాయకారి ఒప్పందం

- కెటిఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



2 లో..

# నక్సలైట్ల వారసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

- ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా?
- హిందూ సమాజమంతా రగలిపోతోంది
- కార్పొరేటర్లరా.... విప్ కు భయపడి ఓటింగ్ కు దూరమైనా, మజ్లిస్ కు ఓటేసినా మీ రాజకీయ భవిష్యత్తు ఖతమే
- వక్ఫ్ పై మజ్లిస్ బహిరంగ సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రాం
- రాముడి వారసులెవరో రజకార్ వారసులెవరో ప్రజలకు తెలుసు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన బండి సంజయ్
- బర్కత్ పురాలో బీజేపీ నాయకులతో బండి సంజయ్ భేటీ
- జీహెచ్ఎంసీ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశానిర్దేశం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- దమ్ముంటే తెలంగాణలో వక్ఫ్ ఆస్తులు, ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్ ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా?



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:** జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా ఉండాలని బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయని కాంగ్రెస్ పైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉండేది, ఓటింగ్ ను బహిష్కరించేది నక్సలైట్లు మాత్రమేనని అన్నారు. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. అలాంటి పార్టీలను



రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విప్ లకు భయపడి ఓటింగ్ కు దూరంగా ఉన్నా, మజ్లిస్ పార్టీని గెలిపించినా ఆయా పార్టీల కార్పొరేటర్ల రాజకీయ భవిష్యత్తు ఖతం కాబోతోందని హెచ్చరించారు. తెలంగాణలోని 85 శాతం హిందువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. విప్ లకు భయపడి నిర్ణయం తీసుకుంటారో, ఓటింగ్ కు హాజరై మజ్లిస్ ను ఓడిస్తారో తేల్చుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు సూచించారు.
శనివారం రోజున సాయంత్రం హైదరాబాద్ బర్కత్ పురాలోని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో నగర కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్ రావు, రాంచంద్రరావు, లంకల దీపక్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, గుండగోని భరత్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై

## సమతుల ఆహారం.. వ్యాయామం

- ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష
- వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):** సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే 2 లో..

## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



**అహ్మదాబాద్,ఏప్రిల్19( వెలుతురు):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ 2 లో..

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

- కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):** ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. 2 లో..




## నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

### అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు

**సిద్దిపేట,ఏప్రిల్19( వెలుతురు):** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. 2 లో..



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్



2 లో..

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి



**హైదరాబాద్, ఏప్రిల్19( వెలుతురు):** సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ 2 లో..

## మరోమారు హైడ్రా దూకుడు

- ఏపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి 2 లో..



## చర్యలు అందరిపైనా..తనపైనేనా

- మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవాసులు పాటుపడాలి

పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధికి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టామని చెప్పారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను గమనిస్తున్నాం, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన అవసం ఉందని అన్నారు.మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల వంటి ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఐటీ, ఫార్మా వంటి రంగాల్లో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించాలని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులు, టోక్యో నగరంలో స్థిరపడిన ప్రవాస తెలుగు వారు పాల్గొన్నారు.

## తెలంగాణ యువత కు ఇంటర్నేషనల్ జాబ్స్ రావాలి

శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ , జపాన్‌కు చెందిన టెర్న్ గ్రూప్ , రాజ్ గ్రూప్ లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు.ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1-2 సంవత్సరాల్లో జపాన్‌లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి.టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే TERN గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు Specified Skilled Worker (SSW) నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ మరియు నియామకాలలో TOMCOMతో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యేతర రంగాలకు కూడా విస్తరించనుంది. ఈ ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి.

## పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**

పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు,మావలలోని కొమరం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివాసుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించినందుకు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేస్తున్నారని, లిఈ విషయమై అడ్వకేట్ జనరల్ వాదన వినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పొంగిలేటి గారి నీ కోరడంతో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు

## బిజెపితో లో పాయకారి ఒప్పందం

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):**

కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ కార్యాచరణ ఒకేలా ఉంటోందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీ-ఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఇటవలి పరిణామాలు గమనిస్తే వారిమధ్య ఉన్న బంధం తెలుసుకోవచ్చున్నారు. ఇరు పార్టీలది ఒకటే ఎజెండా అని అన్నారు.

## సమతుల ఆహారం.. వ్యాయామం

సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం



వార్తాసంస్థతో మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# నక్సలైట్ల వారసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

పార్టీ నేతలకు సంజయ్ దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికలే ఇందుకు నిదర్శనం. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆ రెండు పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలపించాలని చూస్తున్నయి. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతామన్న మజ్లిస్ తో కలిసి ఆ రెండు పార్టీలు అంటకాగుతున్నాయి. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇదే అంశాన్ని వాడవాడలా ప్రచారం చేయండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు వివరించండి. హిందువుల మనోభావాలను వివరించండి. బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావును గెలిపించండి అని కోరారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలిచామని, ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ పీఠంపై కాషాయ జెండా ఎగరవేయడం తథ్యమన్నారు. పార్టీ కోసం, సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేసిన గౌతమ్ రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించే అవకాశం వచ్చినందున ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. "ఎన్నికలను బహిష్కరించాలని చెప్పేదెవరు? నక్సలైట్లు మాత్రమే. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు"అని మండిపడ్డారు. "10 ఏళ్లు అధికారంలో ఉన్న పార్టీ బీఆర్ఎస్. 15 నెలలుగా అధికారాన్ని అనుభవిస్తున్న పార్టీ కాంగ్రెస్. ఈ రెండు పార్టీలు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున జరిగే ఎన్నికలకు దూరంగా ఉండటం సిగ్గు చేటు. వీళ్లకు అభ్యర్థులే కరువయ్యారని చెప్పడం సిగ్గు చేటు. ఎన్నికలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. కానీ 24 మంది సభ్యులున్న బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయకుండా దూరంగా ఉండటం హాస్యాస్పదం."అని అన్నారు. ఓటింగ్ దూరంగా ఉండాలంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు విప్ జారీ చేయనున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా "విప్ లు, గిప్ లు ఏమీ పనిచేయవు. ఎందుకంటే జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఇంకా 6 నెలలు మాత్రమే. పొరపాటున ఆ పార్టీల విప్ కు భయపడి కార్పొరేటర్లు మజ్లిస్ కు ఓటేసినా, ఎన్నికలకు దూరంగా ఉన్నా వాళ్ల పని ఖతమైనట్లే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నూకలు చెల్లినట్లే"అని పేర్కొన్నారు. "గ్రేటర్ హైదరాబాద్ లో 85 శాతం మంది హిందువులే ఉన్నారు. గోమాతను వధిస్తున్న వాళ్లకు, 15 నిమిషాల టైమిస్తే హిందువులను నరికి చంపుతామని ప్రగల్భాలు పలికిన మజ్లిస్ వాళ్లను గెలిపిస్తారా? అంటూ హిందువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. అన్ని డివిజన్లలో హిందూ సమాజమంతా ఒక్కటైంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ కు ఓటేయకపోతే కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లను చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు. మీ పార్టీల అధిష్టానాల ఆదేశాలు ముఖ్యమా?..... మీ రాజకీయ భవిష్యత్తు ముఖ్యమా? తేల్చుకోండి. మజ్లిస్ ను ఓడిస్తే... మిమ్ముల్ని అక్కున చేర్చుకుని గెలిపించే బాధ్యతను మేం తీసుకుంటాం""అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలే లేవని, ఆ పార్టీల భవిష్యత్తు కాలగర్భంలో కలిసిపోయిందన్నారు. మజ్లిస్ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పాతబస్తీలో జరిగే బహిరంగ సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామ్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ అంతా కాంగ్రెస్ పార్టీయేనని, ఆ పార్టీ సూచన మేరకు మజ్లిస్ పార్టీ ముస్లిం సంఘాలతో కలిసి బహిరంగ సభ పెట్టారే తప్ప ఆ పార్టీతో అయ్యేదేమీ లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. "తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ బోర్డు స్థలముంది. దీనిద్వారా వందల కోట్ల ఆదాయం వస్తోంది. ఆ సొమ్ముతో ఏ ఒక్క పేద ముస్లిం కుటుంబానికైనా న్యాయం చేశారా? వారి అభ్యున్నతి కోసం ఖర్చు చేశారా? మీకు నిజంగా దమ్మూ ధైర్యముంటే తెలంగాణలో వక్ఫ్ ఆస్తులెన్ని? ఎన్ని అన్యాక్రాంతమయ్యాయి? వక్ఫ్ ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తోంది? అందులో పేదలకు ఎంత ఖర్చు చేస్తున్నారు? ఆ వివరాలపై శ్వేత పత్రం విడుద ల చేయాలి"అని డిమాండ్ చేశారు. గతంలో ట్రిపుల్ తలాఖ్ పైనా మజ్లిస్ పార్టీతో కలిసి కాంగ్రెస్ నేతలు ఇట్లనే ఆందోళన చేయాలని కుట్రలు చేశారని, ముస్లిం మహిళలంతా తిరగబడటంతో తోకముడిచిందన్నారు. బీజేపీ నేతలు రాముడి వారసులు కారంటూ కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ "ఎవరు రాముడి వారసులో... ఎవరు రామ మందిరం నిర్మించారో... ఎవరు రాముడిని తిట్టారో...అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిందెవరో... 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామని ప్రకటించిన వాళ్లకు ఎవరు మద్దతిస్తున్నారో ప్రజలకు తెలుసు. సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు."అని పేర్కొన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేదని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చర్యలు అందరిపైనా..తనపైనేనా

నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# ఈ-వేస్ట్ సేకరణలో ముందుండాలి

- అధికారులకు సూచించిన మంత్రినారాయణ
- నెల్లూరు స్వచ్ఛకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**అమరావతి/నెల్లూరు,ఏప్రిల్19( వెలుతురు):**

వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీ-ల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీ-ల అభివృద్ధికే కేటాయిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో శనివారం ఉదయం 6 గంటలకు మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. -టె-లికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూరులో లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు.ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.... అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ-ల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈరోజు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇదిలావుంటే నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తీశారు. వీఆర్సీ కూడలి నుంచి నర్తకి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేస్ట్‌పై పోరాటం



చేయాలని నారాయణ పిలుపుకు విశేష స్పందన వచ్చింది. నర్తకి సెంటర్‌లో ఈ వేస్ట్ సేకరణ వాహనాలను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు, ప్రజల చేత మంత్రి నారాయణ స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. మనస్సు స్వచ్ఛంగా ఉండి.. ఇళ్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే అదే స్వచ్ఛత అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారని మంత్రి నారాయణ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉండటంతో ఏపీ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటు-న్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వచ్ఛ కార్యక్రమం సరిగానే జరిగిందని తెలిపారు. 2019 నుంచి గత జగన్ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాన్ని వదిలేసిందని అన్నారు. గత ఐదేళ్లు చెత్తపై చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త మనకు ఇచ్చి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రాష్ట్రంలో ఉన్న చెత్త శుభ్రం చేయాలని ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

## నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మానాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):**

తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

# మాజీ ఐఏఎస్ అధికారి రమణ చారి ని పరామర్శించిన కవిత



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19 :**
మోకాలి శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న రిటైర్డ్ ఐఏఎస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి. రమణాచారిని బీఆర్ ఎస్ పార్టీ నాయకురాలు,ఎంఎల్ సీ కల్వకుంట్ల కవిత శని వారం నాడుపరామర్శించారు . రమణ చారి సంపూర్ణంగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని కవిత తెలిపారు, అలాగే తన సేవలు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు,

# అలా అయితే.. పార్లమెంట్ మూసేయాల్సిందే

- చట్టాల చేసే సభల ప్రమేయం లేకుండా చేస్తే ఎలా
- సుప్రీం తీరుపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబె వ్యాఖ్య



**న్యూఢిల్లీ,ఏప్రిల్19( వెలుతురు):**
రాష్ట్రపతికి గడువు విధించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖాడ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే వివాదం రేపగా, తాజాగా అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తన అభిప్రాయం వెల్లడించారు. అత్యున్నత న్యాయస్థానమే చట్టాలు చేస్తే పార్లమెంటు భవనాన్ని మూసివేయాల్సిందేనని అన్నారు. సుప్రీం కోర్టు అన్ని పరిమితులు దాటి వ్యవహరిస్తోంది. ప్రతి ఒక్కరూ ప్రతి విషయానికి సుప్రీంకోర్టుకు వెళ్తే ఇక పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు మూసేసుకోవాలని అన్నారు. హోమోసెక్సువాలిటీ పెద్ద నేరమని 377 అధికరణలో ఉంది. ట్రంప్ ప్రభుత్వం కూడా ప్రపంచంలో ఆడ, మగ మత్రమే ఉన్నట్టు చెప్పింది. హిందువులు, ముస్లిం, బౌద్ధులు, జైనులు, సిక్కులు ఎవరైనా సరే హోమోసెక్యువాలిటీని నేరమనే నమ్ముతాయి. అకస్మాత్తుగా ఒకరోజు సుప్రీంకోర్టు ఈ కేసును రద్దు చేసింది. పార్లమెంటుకు మాత్రమే చట్టాలను చేసే హక్కు ఉందని, సుప్రీంకోర్టు చట్టం అర్థాన్ని మాత్రమే వివరించాలని 368వ అధికరణ చెబుతుంది. అత్యున్నత న్యాయస్థానం బిల్లుల సంగతేమిటని రాష్ట్రపతిని, గవర్నర్‌ని ప్రశ్నిస్తోంది. రామమందిరం, కృష్ణ జన్మభూమి, జ్ఞానవాపి కేసులు వచ్చినప్పుడు పేపర్లు చూపించమని మీరు అడుగుతారు. మొఘలులు వచ్చాకే ఆ కట్టడాలన్నీ మసీదులయ్యాయి. పేపర్లు ఎక్కడి నుంచి తేవాలని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్లమెంట్ ఔన్నత్యం దెబ్బతింటోందని, దీనికి చీఫ్ జస్టిస్ట్ సంజీవ్ ఖాన్నాదే బాధ్యతని వ్యాఖ్యనించారు.

# వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

- బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు



**భువనేశ్వర్,ఏప్రిల్19( వెలుతురు):**
ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

# వీడీసీ లను నిషేధించాలని బీసీ కమిషన్ చైర్మన్, పీసీసీ ప్రెసిడెంట్ కు వినతి పత్రం ఇచ్చిన ప్రజాసంఘాలు, సామాజిక, గౌడ, కల్లుగీత సంఘాల రాష్ట్ర నాయకులు

- తాళ్ల రాంపూర్ గీత కార్మికులు, జక్రాన్ పల్లిలో రజక వృత్తిదారులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి.
- గౌడ మహిళలను గుడిలో నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన విడిసి చైర్మన్ ఇతర సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
వీడీసీ లను నిషేధించాలని బీసీ కమిషన్ చైర్మన్, పీసీసీ ప్రెసిడెంట్ కు వినతి పత్రం ఇచ్చిన ప్రజాసంఘాలు, సామాజిక, గౌడ, కల్లుగీత సంఘాల రాష్ట్ర నాయకులు తాళ్ల రాంపూర్ గీత కార్మికులు, జక్రాన్ పల్లిలో రజక వృత్తిదారులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి. గౌడ మహిళలను గుడిలో నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన విడిసి చైర్మన్ ఇతర సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి, నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ముసుగులో ఉన్న పెత్తందారులు గీత కార్మికులను ఏడు నెలల నుండి గ్రామ బహిష్కరణ చేసి కొనసాగిస్తుంటే జిల్లా కలెక్టర్ , ఎస్పీ , డిఎస్పి , ఇతర ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుందని తక్షణమే గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇతర సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గ్రామ బహిష్కరణ ను ఎత్తివేయాలని, గీత కార్మికుల జీవన భృతిగా ఉన్న ఈత చెట్లను తగలబెట్టిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈత చెట్లకు నష్టపరిహారాన్ని అందించాలని ఖైరతాబాద్ నందు బీసీ కమిషన్ చైర్మన్ ఇతర సభ్యులకు వృత్తిదారుల సమన్వయ కమిటీ , సామాజిక, గౌడ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాళ్లరా%శీ%పూర్ లో బహిష్కరణ గురైన గీత కార్మికుల కుటుంబాలు 40 కి పైగా ఉన్నాయి . వీరిలో దళితులు గౌడ సామాజిక తరగతులకు చెందినవారు ఉన్నారు . గత సంవత్సరం గ్రామ అభివృద్ధి కమిటీకి 1లక్ష 25,000 పన్ను ఈ కుటుంబాలు చెల్లించాయి ఈ సంవత్సరం ఐదు లక్షలు చెల్లించాలని గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాలు జారీ చేసింది. దీనిని తిరస్కరించినందుకు 40 కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేశారు . గ్రామంలో కల్లు అమ్మకూడదని , దుకాణాలలో నిత్యవసర సరుకులు ఇవ్వకూడదని , ఆటోలు ఎక్కించుకోకూడదని, వారి ఇండ్లకు వెళ్లకూడదని, బహిరంగ ప్రకటన చేశారు . దీనిని అమలు చేయని కుటుంబాలపై ఐదు వేల రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. శ్రీరామ నవమి రోజు గుడిలోకి వెళ్ళిన మహిళలను అవమానపరుస్తూ బయటికి గెంటివేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు పైగా ఈత చెట్లను అర్ధరాత్రి కాల్చివేశారు. మరోవైపు గుర్తుతెలియని వ్యక్తులతో ఇండ్ల మీదకు దాడులు చేస్తామని బెదిరిస్తున్నారు, గీత కార్మికులలో దళితులుగా ఉన్న వారిపై దాడి చేసి కొట్టారు . కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఈరోజుకు కేసు నమోదు చేయలేదు . తక్షణమే ఈ ఘటనపై బీసీ కమిషన్ స్పందించాలని బాధ్యులపై కేసులు నమోదు చేసేటట్లుగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కేసు నమోదు చేయని పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసే విధంగా ఆదేశాలు ఇప్పించాలని, గ్రామాన్ని కమిషన్ సభ్యులు సందర్శించి బహిష్కరణను ఎత్తివేసే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరడం జరిగింది. కమిషన్ చైర్మన్ వీటన్నిటిని సావధానంగా విని ఈ అంశాల పైన జిల్లా కలెక్టర్ కు కమిషన్ తరుపున ఉత్తరం రాస్తానని గ్రామాన్ని సందర్శిస్తామని వృత్తిదారుల సమన్వయ కమిటీ , గౌడ సామాజిక, ప్రజా సంఘాల నేతలకు హామీ ఇచ్చారు అనంతరం మహేష్ కుమార్ గౌడ్, ఏమ్మెల్సీ టీపీసీసీ ప్రెసిడెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డీఎస్పీ తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. ఆశయ్య, కేవీపీఏస్ రాష్ట్ర కార్యదర్శి టి. స్కైలాబ్ బాబ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, SFI రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్, గౌడ సేన రాష్ట్ర అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## బెంగాల్లో మమతాబెనర్జి రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు.

ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తున్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# పెళ్లి వేడుకకు వెళ్లివస్తుండగా దాడి

- చెక్ చేస్తున్న సమయంలో చేయిచేసుకున్న సైనికులు
- ఇగ్నో ప్రొఫెసర్ ఆరోపణలపై సైన్యం విచారణ

**శ్రీనగర్,ఏప్రిల్19( వెలుతురు):**

జమ్మూకశ్మీర్‌లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఇగ్నోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లియాఖత్ అలీ మరికొందరితో కలిసి ఒక వివాహ వేడుకకు హాజరై కలకోట్‌కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు



నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు– పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు– తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనను పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు. జమ్మూకశ్మీర్ భాజపా మాజీ అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా దీనిపై స్పందించారు. మన దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. దాడి ఎవరు చేసినా వారు తగిన పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ప్రొఫెసర్‌కు హామీ ఇచ్చారు.

# తమిళంలో వైద్య విద్యాకోర్సులు

- ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం వెల్లడి

**చెన్నై,ఏప్రిల్19( వెలుతురు):**

త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సదయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు–చేయనున్నట్లు– ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే పక్రియను తమిళనాడు –టె–స్ట్‌బుక్స్ సొసైటీ– పూర్తిచేసిందని తెలిపారు. ఈ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో 7.5శాతం రిజర్వేషన్ కోటాలో చదువుకుని ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు– తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు– మంత్రి వివరించారు.



ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు– మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు– చేసేందుకు అనుమతి కోరుతూ కేందప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు. అయినప్పటికీ మెడికోల సంక్షేమార్థం తాత్కాలిక ప్రిన్సిపాల్‌ను నియమించినట్లు తెలిపారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ నిర్వహణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ అయిన వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రి కేఎన్ నెహ్రూ చర్యలు చేపట్టారన్నారు.



# అందుబాటులోకి శ్రీవారి సేవా టిక్కెట్లు

**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఈ ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు– అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు– పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటు–లోకి రానున్నాయి.

# తిరుమల పవిత్రతను కాపాడండి

- చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు
- ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపుఇవో

**తిరుమల,ఏప్రిల్19( వెలుతురు):**

పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో




400 మంది టీటీడీ సిబ్బందితో పాటు– పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ– డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

*(ఆధ్యాత్మిక చింతన )*

# కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !

**తిరుమల,ఏప్రిల్19( వెలుతురు):**

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ



అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షి అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

## ఈ నెల 21,22 తేదీల్లో సీపీఐ పార్టీ మాస సభలు




**వెలుతురు,అబ్దుల్లా పూర్ మెట్, ఏప్రిల్ 19:**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారా యణరెడ్డి కాలనీ-3 సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈ నెల 21,22 రోజుల్లో శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మాసభలను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి , ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరి సింగ్ నాయక్ ,బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్ ,బిఓసి రంగారెడ్డి జిల్లా కోశాధికారి కేతరాజు నరసింహ.ధూపం నిరంజన్, సాకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మజ్జిగ పంపిణీ అభినందనీయం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...




**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు:**
హన్విత్ మాడ్యులర్ ఫ్యాక్టరీ హెూమ్ ఇంటీరియర్స్ వారు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వాహనదారులకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హన్విత్ ఫ్యాక్టరీ యజమాని సతీష్ గౌడ్ మంచి కార్యక్రమం చేస్తున్నారని అభినందించారు. వేసవిలో రోడ్డుపై వెళ్లే జనాలకు మజ్జిగ అందించి దాహం తీర్చడం గొప్ప సేవా కార్యక్రమం అని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని చల్లటి బట్టర్ మిల్క్ సేవిస్తూ ఎండ తాకిడి నుండి ఉపశమనం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో అంజయ్య యాదవ్, నాగేష్ గౌడ్, రవీందర్, నిర్వాహికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రజతోత్సవ సభ కు గులాబీ సైనికులారా తరలిరండి...

- మాధవరం రోజా దేవి రంగారావు...




**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు :**
బిఆర్ఎస్ భవన్ లో మాజీ మంత్రి సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 2001లో పార్టీ స్థాపించినప్పుడు తెలంగాణలో ఈ పార్టీ ఉంటదా లేదా అని చెప్పి తెలంగాణ ఎప్పుడు తీసుకురావాలి అని ఆ రోజు అవహేళన చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు అని అటువంటి సమయంలో పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరాలు పరిపాలించి ఎన్నో సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టినారని పేర్కొన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూడా కెసిఆర్ దేనని అందుకే జిహెచ్ఎంసి లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున 27న జరిగే సభకు తరలివచ్చి దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, మల్లేష్, మల్లారెడ్డి, సలీం, సాయి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా నిర్మూలనకు తెలంగాణ రాష్ట్ర యూత్ వైశ్య ఫెడరేషన్ విభాగం కృషి

- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు:**



తల సేమియా నిర్మూలనకు తెలంగాణ రాష్ట్ర యూత్ వైశ్య ఫెడరేషన్ విభాగం కృషి చేస్తుందని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని మాధవరం నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదానం చేసిన దాతలకి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగాన్ని ఇలాంటి కార్యక్రమం చేపట్టి దాదాపు 4000 యూనిట్లను సేకరించి తలసేమియా వ్యాధి చిన్నారులను ఆదుకున్నందుకు వారిని అభినందిస్తూ ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని కోరారు.

# భూ భారతి చట్టం రైతుల చుట్టం

- భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్
- పాల్గొన్న ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్

**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 19**




శంకర్ పల్లి మండలంలో బద్దం మాణిక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



తో కలిసి పాల్గొన్నారు. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికే 'భూభారతి' చట్టంను ప్రభుత్వం తీసుకొచ్చిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ?వివాదాలకు తావులేకుండా రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఆధార్? తరహాలో భూదార్? కార్డు మే మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలో వాటిని పరిష్కరిస్తారని వివరించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాదిలోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో భూదార్ కార్డు




ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో నెలకొన్న భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలన్నింటికీ భూ భారతి చట్టంతో పరిష్కారం కానున్నాయన్నారు. ఆధార్ నెంబరు మాదిరిగా భూములకు సైతం భూదార్ నెంబరులు ఇవ్వనున్నట్లు, ప్రతీ మార్పు సర్వే మ్యాప్‌తో చేయబోతున్నారన్నారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు. గతంలో ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. భూ భారతి వల్ల రైతులకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ

### ఆయన సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..

**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు:**
దేశం కోసం గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని, ఆఫ్టాల్ బీజేపీకి, ఈడీకి భయపడుతుందని అనుకుంటే అది కమలం పార్టీ పొరపాటేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గాంధీ కుటుంబం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కి పాల్పడకపోయేదా.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారు..! స్వాతంత్ర ఉద్యమంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భారతీయుల తరుపున ఒక పత్రిక ఉండాలనే లక్ష్యంతో నెహ్రూ 1938 లో నేషనల్ హెరాల్డ్ ను ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సొంత పత్రికైనా నేషనల్ హెరాల్డ్ కు కాంగ్రెస్ సాయపడడంలో తప్పేముంది, అందులో వ్యక్తిగతంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రయోజనాలేముంటాయి, ఇక్కడ డబ్బు మార్పిడి లేనప్పుడు మనీలాండరింగ్ కేసు ఎలా నమోదు చేస్తారు. రూ 90 కోట్లు





అప్పుల్లో కూరుకుపోయిన నేషనల్ హెరాల్డ్ ఎలాంటి లాభపేక్ష లేని యంగ్ ఇండియా సంస్థ ద్వారా గట్టెకించేందుకు ప్రయత్నిస్తే తప్పు పడతారా అని ప్రశ్నించారు. ? మొత్తమంతా పారదర్శకంగా ఉన్నా రాజకీయకక్షతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ తమ అవసరమైనపుడల్లా ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగపరుస్తోంది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది అన్నారు. దేశంలో రోజు రోజుకు బీజేపీ ప్రభుత్వం మసకబారడం, కాంగ్రెస్ ప్రజలకు చేరువవుతుండంతో దిక్కు తోచని నరేంద్ర మోదీ సర్కార్ మరోసారి ఈడీ అస్త్రాన్ని ఉపయోగించిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సామజిక న్యాయం అందించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను ఆ వర్గాలు అక్కున చేర్చుకుంటే పాలుపోనీ బీజేపీ ఈడీ పేరుతో కుట్రలు ప్రారంభించింది అన్నారు. బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు. కులం, మతం పేరు చెప్పుకొని ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకోవాలని చూస్తారన్నారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందనుకోవడం పగటి కలే అన్నారు. బలం లేకున్నా ఎందుకు హైద్రాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు ఉంటుందన్న ఆశతో, ఎవరి ఓట్లు వస్తాయనే నమ్మకంతో బరిలో నిలిచారని అన్నారు. బిఆర్ఎస్ తో రహస్య ఒప్పందం నిజం కదా, సంఖ్య బలం లేని మీరు ఎవ్వరి ప్రేమతో ఇంకా ఎవ్వరి అండదండాలు చూసుకొని పోటీచేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం మురికికూపంగా ఉన్నసబర్మతి నదిని బీజేపీ పర్యటన హబ్ గా మార్చుకుందన్నారు. కానీ తెలంగాణాలో మూసి రివర్ డెవలప్మెంట్ కు ఎందుకు అడ్డుపడుతున్నారని బీజేపీ నేతల తీరు సరైయింది కాదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం...
- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు:**
నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు




పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తొట్ల పరమేష్ గౌడ్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం..

- 53 యూనిట్ల రక్తం సేకరణ..
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా..

**కూకట్ పల్లి ఏప్రిల్ 19 వెలుతురు:**
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్), కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని



అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు.రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,తెరల శ్రీనివాస్,దొంతుల అన్నయ్య,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి, లక్ష్మీ, హరినాథ్, నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, పబ్బ నరేష్, లింగ వేణుగోపాల్, సతీష్, రమాకాంత్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి, జమీల్, వెంకటరమణ టెంపుల్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వర జన్మదిన వేడుకలు...

**కూకట్ పల్లి ఏప్రిల్ 19 కి వెలుతురు:** వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం వారి నివాసం వద్ద అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావుని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు, పాత్రికేయ (జర్నలిస్ట్) మిత్రుల కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు పెద్ద మనసు చేసుకొని వారి అభ్యున్నతకి పాటుపడుతూ సంక్షేమ నిధి కోటి రూపాయలు ప్రకటించి తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ను ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు రాజేశ్వరరావు అందజేశారు. అనంతరం కూకట్పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. అమోర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష,





రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు. పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ ఈటల చేతుల మీదుగా మహిళలకు రాజేశ్వరరావు అందజేశారు. విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఆ భగవంతుడు రాజేశ్వరరావుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, జిహెచ్ఎంసి సిబ్బంది, విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కు భూమి కి ఉన్న బంధమే "భూ భారతి "

## - ఎంఎల్ సి పట్నం




**వెలుతురు,రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 19:** రైతుకు భూమికి ఉన్న బంధమే భూ భారతి అని ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్ హాల్, శంకర్ పల్లి బద్దం మాణిక్య రెడ్డి ఫంక్షన్ హాలు లో భూభారతి చట్టం–2025 పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన



మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేవేళ్ళ ఆర్డిఓ చంద్రకళ చదివి వినిపించారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు ఏవిధంగా న్యాయం జరుగుతుందని వివరించారు. ధరణి ద్వారా రైతులు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కకున్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. సదస్సులలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించిందని అన్నారు. భూమి హక్కుల భద్రతకు, భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి అమల్లోకి తెచ్చిందని అన్నారు.ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టం గురించి రైతులకు సవివరంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. భూసమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇదివరకే ధరణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారించడం జరుగుతుందని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. మీకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు అప్పీలు చేసుకునేందుకు ఈ చట్టం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్య గౌడ్, సురేందర్ , ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

## - మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024–25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో



భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు వెలగాలంటే.. ఊళ్ళో బడిని వెలిగించాలి

- ఎం ఈ ఓ గవ్వ జ్యోతి
- కుంకుడుపాములలో ముందస్తు బడిబాట కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

శనివారం కుంకుడుపాముల గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా "మన ఊరు వెలగాలంటే,ఊళ్ళో బడిని వెలిగించాలి. మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించాలి.ఊళ్ళోని ప్రభుత్వ బడిని కాపాడుకుంటేనే – మన ఊరు బాగుపడుతుంది.అని రామన్నపేట మండల



విద్యాధికారిణి గవ్వ జ్యోతి అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద "మన ఊరు– మన బడి – మన బాధ్యత"అనే కరపత్రం ఆవిష్కరించి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి గ్రామంలోని మార్కెట్ యార్డు వద్ద, ఉపాధి హామీ కూలీలు పని చేసే చోటుకు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి వెళ్ళి చైతన్యం చేసేలా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయుల గురించి, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే ఆవశ్యకతను గుర్తు చేస్తూ ఊర్లోని పిల్లలందరూ ఊరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అందరూ సహకరించాలని,ఊరు బడిని కాపాడుకునేలా ప్రయత్నం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, ఉమారాణి, గ్రామ అఖిల పక్ష నాయకులు బొక్క యాదిరెడ్డి, రాములు, శ్రవణ్ కుమార్ రెడ్డి, కిశోర్, అంగన్వాడి టీచర్ విజయ, ఆశ వర్కర్ వసంత, మరియు,, గ్రామ ప్రజలు యువతీ యువకులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల కుంకుడు పాముల, మండలం రామన్నపేట.



# ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 19:**



సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన ఏర్పుల రాములు మాతృమూర్తి ఏర్పుల ముత్తమ్మ ఇటీవల మరణించడంతో ఏర్పుల రాములు మిత్రుడు అయినటువంటి నకరికల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత చెనాగాని కృష్ణ గౌడ్ ఖర్చుల నిమిత్తం 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర్వి నరేష్ గౌడ్ సుర్వి సురేష్ గౌడ్ చిలువేరు గణేష్ జువ్వగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కలెక్టర్ ని కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 19 :**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ నకు నూతనంగా 1000 తార్పాలిన్స్ ఇప్పించాలని, రైతులు తాము పండించినటువంటి ధాన్యమును వర్షం వచ్చినపుడు తడవకుండ చూడగలరని, గోనె సంచులు కొరత లేకుండా అందచేయాలనీ, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలనీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ G. విరారెడ్డి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ MD . గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్. మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కు ఘనంగా సన్మానం చేసిన చౌటుప్పల్, చిన్న కొండూరు నాయకులు





**వెలుతురు , చౌటుప్పల్ ఏప్రిల్ 19 :** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, సేవాదళ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు రమేష్ గౌడ్, మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవులు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. చిన్న కొండూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తిగుల్ల బాలరాజు, సీనియర్ నాయకులు వెర్రజూ భాస్కరాచారి ఇద్దరు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం



**వెలుతురు న్యూస్,చౌటుప్పల ఏప్రిల్ 19 :**

పురపాలక పరిధి చందన పాఠశాలలో శనివారం రోజు పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేసి యు. కే . జి. పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధృవీకరణ పత్రముల పంపిణీ కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ముఖ్యఅతిథి, ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని, పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు. కార్యక్రమంలో చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని, ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని, మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను కార్యక్రమ, ప్రిన్సిపాల్, డైరెక్టర్లు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 19 :**



మున్సిపాలిటీ పరిధి 11 వ వార్డులో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కర్నాటి మోహన్ వారి సతీమణి చంద్రికకు 40,000 వేల రూపాయలను, ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డి సహకారంతో ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం అందజేశారు . ఈ కార్యక్రమంలో గోషిక నరసింహ, వినయ్ కుమార్, గుర్రం పాండురంగ, కడవేరు వెంకటేశం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను గోడల కు అంటిస్తున్న టిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

మండలం జనం పెల్లి గ్రామంలో ఈనెల 27న నిర్వహించబోయే వరంగల్ టిఆర్ఎస్ పార్టీ రజోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని సభ వాల్ పోస్టర్లను టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో గోడలకు అతికించడం జరిగింది. ఆరోజు ప్రతి కార్యకర్త గులాబీ చొక్కా వేసుకొని గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసుకొని సభకు బయలుదేరాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద ఉపేందర్ రెడ్డి, నాయకులు వంగాల యాదయ్య, నక్క నరేందర్, బొంత మహాత్మా, నల్ల సైదులు, పోషబోయిన ఆనంద్, రేముడాల వెంకన్న, నక్క మల్లయ్య, కోనేటి యాదయ్య, గట్టు ముత్తయ్య, ఎర్రబోయిన సత్తయ్య, వంగాల సంపత్, గట్టు శేఖర్, మెడబోయిన నరేష్, గట్టు శివ, వంగాల సాయి, మల్లయ్య ,యూసుఫ్, గోవర్ధన్, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 24న ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి పిలుపు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో పాల కేంద్రం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ లో ఉన్న 20కోట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించద్దని అన్నారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం ఛైర్మెన్ బలగూరి ఉపేందర్, మాజీ ఛైర్మెన్లు సిలవేరు సత్తయ్య, దాడి మల్లారెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి, ఏళ్ల రుక్మారెడ్డి, దయ్యల సత్తయ్య,అంబటి మల్లారెడ్డి, బల్గురి వెంకటేశం, బడుగు రమేష్, దయ్యాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట భవిత సెంటర్లో అవగాహన సదస్సు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనౌన్యాయ్ కార్యక్రమంలో, భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట మండల విద్యాధికారి ఎం.జ్యోతి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాల పై తెలిపి, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో మారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భవిత సెంటర్ కో ఆర్డినేటర్ జంగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి డా.. ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో మెథడిస్ట్ చర్చ్, క్రిస్టయిన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సంఘ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తు చేసిన బోధనలు మన జీవితాలను మారుస్తుంది, ప్రతి ఒక్కరు యేసు క్రీస్తు మార్గంలో నడవాలని ఉపదేశించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభం చేసి జహీరాబాద్ పట్టణములోని ఎం ఆర్ హెచ్ ఎస్ గ్రౌండ్ నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన "రన్ ఫర్ జేసస్" ర్యాలీలో సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు, ( సివైఏజెడ్ )సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ స్కామ్ గురించి ప్రజలకు పూర్తిగా తెలియాలి

**బీజేపీ ఓ.బి.సి రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్**

**బి.సి నాయకుడైన భారత ప్రధాని నరేంద్ర మోదీ పైన కాంగ్రెస్ నాయకుల విమర్శలు**

**ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదంతో మాల వర్గానికి చెందిన నాయకుడు అద్దంకి దయాకర్ అక్కసుతో విషం చిమ్ముతున్నాడు.**

**ప్రజలు తిరస్కారించిన కాంగ్రెస్ నాయకులు స్థాయి మరిచి మాట్లాడితే బీజేపీ కార్యకర్తలు బుద్ధి చెపుతారు.**

సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు 19:

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఓ.బి.సి రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ ఈ.డి సోనియా, రాహుల్ గాంధీలపై మనీలాండరింగ్ ఆరోపణలతో అధికారిక ఛార్జిషీట్ దాఖలు చేసింది. దానికి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఈ. డి కార్యాలయాల ముందు నిరసనకు పిలుపునిస్తే ఆ కార్యక్రమంలో ఎస్సీ మాల వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ అనే పాకిస్థాన్ ప్రేమికుడు. దేశ ప్రధానిని ఇష్టం వచ్చినట్టుగా తన స్థాయిని మరిచి మాట్లాడాడు. కేవలం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఎస్సి వర్గీకరణ కు కావసిన ప్రభుత్వ పరమైన అడ్డంకులను తొలగించడం తో ఆ అక్కసు తో మోదీ పైన, బీజేపీ పైన, ఆర్. స్. స్ పైన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. మరో కాంగ్రెస్ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ పదవి వ్యామోహం తో బీజేపీ పైన, కేంద్ర మంత్రుల పైన పరుశ పాదాల తో దుశిస్తున్నారు. అసలు కాంగ్రెస్ అంటేనే మోసం కాంగ్రెస్ అంటేనే దగా కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలకు పార్టీ. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ,మరికొన్ని కుటుంబ పార్టీలు కలిసి ఐక్య ప్రగతి శిలా కూటమి పేరుతో 2004-2014 వరకు భారత దేశాన్ని పాలించారు. ఆ ప్రభుత్వ హయాంలో కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ పేరుతో కాంగ్రెస్ నాయకుడు సురేష్ ఖాల్మాడి ఈ స్కామ్ లో ప్రధాన సూత్రదారి,యు.పి.ఏ భాగస్వామి నాయకులు బొగ్గు స్కామ్, ఆదర్శ స్కామ్ లో మహారాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనాయకులు ప్రధాన సూత్రదారిగా ఉన్నారు. బొఫోర్స్ స్కాములతో లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను కొల్లగొట్టిన ఏకైక పార్టీకి కాంగ్రెస్.

## నేషనల్ హెరాల్డ్ స్కామ్:

నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను 1938లో అఖండ భారతదేశం స్వాతంత్ర్య సమరయోధులు ఉద్యమకారులు మద్దతుగా స్థాపించారు. స్వతంత్రం కొరకు రక్తాన్ని నమ్ముకుని ఆకలి చంపుకొని రూపాయి పోగుచేసుకొని ఈ పత్రికకు డబ్బులు జమచేసి సమకూర్చారు. అప్పుల పాలు చేసి మూతపడేలా చేశారు. అప్పనంగా ఆ సంస్థ స్థిరాస్థులను కొట్టేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు చూసారు. దానిపైన 2012-13 లో అప్పటి బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్యం స్వామి కేస్ వేశారు. ఈ పత్రికను నడిపిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏ.జె. ఎల్) పేరుమీద భారీ స్థాయిలో ఆస్తులు ఉన్నా అని గ్రహించి 2008లో పత్రిక మూతపడేలా చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులు. 2010లో సోనియా, రాహుల్ గాంధీలు స్థాపించిన "యంగ్ ఇండియన్" అనే ప్రైవేట్ సంస్థ ద్వారా( ఏ. జె. ఎల్ )ను కేవలం రూ. 50 లక్షలకు స్వాధీనం చేసుకున్నారు. ఈ లావాదేవీ ద్వారా వారు సుమారు రూ. 2,000 కోట్ల పైన విలువైన రియల్ ఎస్టేట్ ఆస్తులపై నియంత్రణ పొందారు. కాంగ్రెస్ పార్టీ నిధులను - అంటే ప్రజల నుండి వచ్చిన డొనేషన్లను - ఈ ప్రైవేట్ సంస్థ లావాదేవీల కోసం వాడుకున్నారు. యంగ్ ఇండియన్‌లో స్థాపించి ప్రజల తోటి ఆ షేర్లను కొనపెట్టి76% వాటా సోనియా, రాహుల్ గాంధీల పేర్లో ఉండటంతో, ఈ సంస్థ పూర్తిగా వారి నియంత్రణలో ఉంది. ఇది ఆర్థిక మోసమే కాక, నైతికంగా కూడా చాలా పెద్ద తప్పిదం. ప్రజలకు చేసిన సేవల కోసం ఇవ్వబడిన నిధులను వ్యక్తిగత స్వార్థం కోసం వాడటం ప్రజాధన దుర్వినియోగానికి నిదర్శనం. గాంధీ కుటుంబం సొంత వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకున్నారు. ఈ.డి ఈ వ్యవహారాన్ని మనీలాండరింగ్ కోణంలో విచారిస్తోంది. ఇప్పటికే ఈ.డి రూ. 752 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఏప్రిల్ 2025లో ఈ.డి సోనియా, రాహుల్ గాంధీలపై మనీలాండరింగ్ ఆరోపణలతో అధికారిక ఛార్జిషీట్ దాఖలు చేసింది. గాంధీ కుటుంబం వారి రాజకీయ అధికారం ద్వారా ప్రభుత్వ నిబంధనల్ని తుంచుకుని లాభం పొందారని అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. ఇది కేవలం చట్టపరమైన కేసు మాత్రమే కాదు, దేశ ప్రజల విశ్వాసాలను తలకొరివి పెట్టే మోసం. నేషనల్ హెరాల్డ్ కేసు కాంగ్రెస్ పార్టీ యొక్క లోపాల్ని, గాంధీ కుటుంబం చేసిన నైతిక తప్పుల్ని బహిరంగంగా వెలుగులోకి తెచ్చింది. ఈ కేసు తీర్పు భారత రాజకీయ భవిష్యత్‌పై పెద్దగా ప్రభావం చూపే అవకాశముంది. గాంధీ కుటుంబం చేసిన ఈ చర్యలు, పార్టీని వ్యక్తిగత కుటుంబ ఆస్తిగా మార్చినవిగా చూస్తున్నారు. ప్రజల డబ్బుతో వేల కోట్ల ఆస్తుల్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించడాన్ని ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ కేసు ద్వారా కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో రాజకీయంగా ఎదురయ్యే సంక్షోభానికి దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరసనలు తెలుపుతున్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల ఆశలు బతికుండేందుకు ఈ కేసులో సరైన తీర్పు అవసరం. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న వారిని శిక్షించి ప్రజలకు న్యాయం జరిగేలా చేయాల్సిన సమయం వచ్చింది. ప్రజలు ఇప్పటికైనా జాగ్రత్తమై, అసలు నైతిక నాయకత్వం ఎవరిదో గుర్తించాల్సిన అవసరం ఉంది. నేషనల్ హెరాల్డ్ కేసు, గాంధీ కుటుంబం అధికారం ఎలా దుర్వినియోగం చేసిందన్న దానికి స్పష్టమైన ఈడి తన పని తాను చేసుకుంటూ పోతుంది చట్టం ఎవరికి చుట్టం కాదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 2029 లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని కళలు కంటున్నారు. భారత ప్రధాని పైన, కేంద్ర నాయకుల పైన, బీజేపీ నాయకుల పైన అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నరు. అద్దంకి దయాకర్ అనే సంస్కార హీనుడు మైక్ దొరికితే స్థాయిని మరిచి మాట్లాడు తున్నాడు. ప్రజలు తిరస్కరించిన అంజన్ కుమార్ యాదవ్ దిగజారి మాటాడుతున్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికీ ప్రజలే తగిన బుద్ది చెపుతారు అని జక్కలి రాజు యాదవ్ అన్నారు.



# మహిళా యూ టర్న్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

మహిళ యూ టర్న్. (ప్రచండ రూపిని) దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదు ప్రతి పౌరుడు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా విధిగా మసులుకొని జీవించడమే సంఘజీవి యొక్క లక్షణం అప్పుడే ఈ సమాజం అంతరాలు లేని సమాజంగా ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తుంది. కానీ ఆధునిక కాలంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మహిళల యొక్క జీవన విధానం వారి శైలి గతంలో కంటే భిన్నంగా వైల్డ్ ఫైర్ గా యూటర్న్ తీసుకున్న విధంగా మారిందని రూపాంతరం చెందిందని నిక్కచ్చిగా చెప్పవచ్చును. ప్రతినిత్యం దేశంలో రాష్ట్రంలో సమాజంలో ఎక్కడ చూసినా పురుషులు మహిళల మీద వరకట్న వేధింపులు ,గృహహింస, రకరకాల కారణాలతో వేధిస్తూ అత్యాచారాలు చివరగా హత్యలు కూడా చేసేవారు. కానీ ప్రస్తుతం ఎక్కడ చూసినా వార్తల్లోనూ దినపత్రికల్లోనూ సమాజం నలుమూలల మహిళ లు పురుషుల పట్ల హత్యలు చేయించడం , భర్తలను చంపించడం జరుగుతుంది. టెక్నాలజీ, ఆధునిక పోకడలు పాశ్చాత సంస్కృతి పేరుతో వింత ధోరణులు అవలంబిస్తూ వారి చర్యలు సమాజం అంతానికి మరీ ముఖ్యంగా పిల్లల యొక్క మనో ధైర్యం దెబ్బతీసే విధంగా ఉంటున్నాయి. ఇందులో ముఖ్యంగా కొన్ని విషయాలు పరిశీలించినట్టయితే ఒక డాక్టరు ఇష్టపడి ప్రేమించి ఒక మహిళను పెళ్లి చేసుకోవడం జరిగింది. ఆయన వృత్తిరీత్యా బిజీగా ఉండడంతో ఆమె బ్యూటీ పార్లర్, జిమ్ లకు వెళ్లడం అలవాటు చేసుకుని అక్కడ వివాహేతర సంబంధానికి అలవాటు పడింది దానితో ఆగకుండా భర్త అడ్డువస్తున్నాడని తన స్నేహితుడు తో కలిసి భర్తను హత్య చేయించింది. మరొక శ్రావణి అనే మహిళ తను పెళ్లికి ముందే ఒకరిని ప్రేమించి తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు వేరొకరితో వివాహం చేసుకొని కొన్ని రోజులకే భర్తను హత్య చేయాలని ప్లాన్ ప్రకారం యా సిడ్ దాడి చేసి భర్తను హత్య చేసి ,ఆసుపత్రిలో ప్రియుడిని భర్తగా తల్లిదండ్రులకు అత్తమామలకు నమ్మించే ప్రయత్నం చేసింది. మరొక మహిళ తన స్నేహితులతో కలిసిమెలిసి పార్టీ చేసుకొని తన భర్త చాలా ఎక్కువ వయసు కలవాడని, భావించి తనకు ఉన్న పాత స్నేహితునీ తో మాట్లాడుకుని తన ముగ్గురు పిల్లల్ని విషమిచ్చి చంపి భర్తను హత్య చేయాలనీ చూసింది. మరొక మహిళ స్వదేశానికి వచ్చి అనుకోని సంఘటన ద్వారా ఒక క్యాబ్ డ్రైవర్ ను కలిసి అతనితో ప్రేమలో పడి పిల్లలను పార్కులో వదిలేసి భర్తకు చెప్పకుండా వేరే దేశానికి వెళ్లిపోయింది. రవిత అనే మహిళ తన ప్రియుడు అమర్దీప్ తో కలిసి భర్త ఆయన అమిత్ ను ఇంట్లోనే గొంతు నిలిపి చంపేసింది. రాహుల్ అనే యువకుడ్ని ఆమె భార్య షాపింగకు తీసుకెళ్లి తన ప్రియుడితో కలిసి బీరు సీసాతో తలపై కొట్టి మరీ చంపించింది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే సమాజంలో ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. కాకుంటే స్నేహం చేయడం, సహజీవనం కొనసాగించడం కొంతవరకు ఈ సమాజంలో అంగీకరించబడిన విషయం హత్యలు చేయించడం అనేది, చాలా దుర్మార్గం బాధాకరం. గతంలో కేవలం భర్తలు మాత్రమే భార్యలను ఈ విధంగా చేసేవారు కానీ నేడు దాదాపుగా మహిళలు భార్యల రూపంలో ప్రతినిత్యం తెలిసి తెలియక, విచక్షణ జ్ఞానం కోల్పోయి భర్తలను తుద ముట్టిస్తున్నారు. ఆ క్షణికావేశంలో హత్య చేస్తున్నామని గాని తప్పు చేస్తున్నామని గాని భావన లేకుండా ప్రవర్తిస్తున్నారు. తద్వారా పిల్లలు అనాధలం అవడం వారు సమాజం పట్ల ద్వేషం పెంచుకొని సంఘవిద్రోహులుగా తయారయ్యే అవకాశం ఉంది. చట్టాల పట్ల అవగాహన లేకపోవడం, కుటుంబ సభ్యుల పట్ల రిలేషన్ షిప్ కు, విలువ,బాధ్యత ,అర్థం చేసుకునే మెచ్యూరిటీ లేవకపోవడం వల్లనే ఈ అనర్థాలకు మూల కారణం. మనం చదువుకునే చదువు, మనకు ఉపాధి ,ఉద్యోగం కల్పిస్తుంది కానీ జీవితం పట్ల కుటుంబ వ్యవహారాల పట్ల నైతిక విలువలను జ్ఞానాన్ని ఇవ్వడం లేదు. అంతే కాకుండా ప్రస్తుత విద్యా, విధానం ఏప్పుడు జరిగిన చరిత్ర ,గురించి ఇతర రాజ్యాల గురించి, తెలియపరుస్తుంది .గాని ప్రస్తుత జీవన విధానం కుటుంబ విధానం, సంఘంలో జీవించే పద్ధతులు ఏదైనా అనుకోని సమస్య తలెత్తిన, వివాహ బంధంలో సమస్యలు తలెత్తుతే తట్టుకునే శక్తి ,యుక్తి పాఠ్యాంశాల్లో గాని సమాజంలో గాని చెప్పేవారు లేకపోవడమే. అంతేకాకుండా శారీరక సంబంధాలు తాత్కాలికమే, అనుబంధాలు శాశ్వతం ! అందం ,ఆకర్షణ అనేది ఒక ఊహాజనితమే!! ఎవరి ఆలోచన విధానం లో వారు సహజంగా పురుషుల పట్ల మహిళలకు, మహిళల పట్ల పురుషులకు ఆసక్తి ఉండడం సహజమే. కానీ అది విపరీత ధోరణులకు ,చర్యలకు , భౌతిక చర్యలకు తావివ్వకూడదు. తప్పు చేస్తే శిక్ష తప్పదు .అనే భావన కూడా ఉండాలి !లేకపోవడమే ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు చేస్తూ సబ్జెక్టుల వారిగా సైకాలజీ, నైతిక విలువలు, కుటుంబ విధానాలు, వివాహ జీవితం , శారీరక సంబంధాలు పట్ల సరైన జ్ఞానము, ఉండాలి. చదివేది జీవితంలో అనుభవించేది ఒకేలా ఉన్నప్పుడే ఏ సమస్య వచ్చినా మనుషులు తట్టుకోగలరు. మహిళలు ముఖ్యంగా ఇంట్లో ప్రశాంతంగా, ఆధ్యాత్మికంగా ఉండినట్లయితే ఆ ప్రభావం పిల్లల మీద కుటుంబ సభ్యుల మీద పడి అందరూ బాగుంటారని, కుటుంబాలు బాగుంటే ,గ్రామాలు బాగుంటాయి, తద్వారా ఈ సంఘం సమాజం యావత్ దేశం, బాగుంటుందని విలువలతో కూడిన జీవనం అలవాటు చేసుకోవాలి. విశ్లేషణ: కూ నూ రు. శ్రీనివాస్ గౌడ్.

# సిపిఐ కి పునర్ వైభవం తీసుకురావాల్సిన భాద్యత ప్రతి ఒక్క సిపిఐ సభ్యునిపై ఉన్నది

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19**

సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన పార్టీ అని ప్రజలకోసం, ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు, ఎందరో త్యాగాలు చేసారని, స్వాతంత్ర్యోద్యమ పోరాటం మొదలుకొని, రైతాంగ సాయుధ పోరాటంలో గెరిల్లా పోరాటం చేసి నిజాంను తరిమికొట్టే క్రమంలో 4000 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసారని, ప్రజల సమస్యల సాధన కోసం ఎల్లప్పుడు ముందుండే పార్టీ సిపిఐ మాత్రమే నని వారు అన్నారు. కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఎందుకుండాలో సిపిఐ యం.ఎల్.ఏ కూనంనేని శాంబశివరావు నిరూపిస్తున్నారని, కర్షక, కార్మిక, జర్నలిస్టుల సమస్యలు, ఆటో కార్మికుల, లారీ కార్మికుల సమస్యల గురించి, అవుట్ సోర్సింగ్ లో పని వారి జీతాల పెంపు గురించి,తనొక వారధిగా ఉంటు,ఇటు ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటు వారి సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తుతూ వారి పరిష్కారం కొరకు ప్రభుత్వంతో చర్చించి పరిష్కారమయ్యేలా చేస్తున్నారన్నారు. ఇప్పుడు రాజకీయాలు డబ్బులతో, మద్యంతో, బిర్యానిలు పెట్టి గెలిచే ప్రయత్నం చేస్తున్నారని, అది ఎల్లకాలం నడిచే పరిస్థితి ఉండదని, ఉండకూడదని ప్రజలు, చదువుకున్న యువకులు అర్థం చేసుకుంటున్నారని, అందుకే ప్రజలంతా కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని,కాబట్టి సిపిఐ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేసి పునర్వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని,ప్రజలకోసం, ప్రజాస్వామ్య విలువలు కాపాడడం కోసం కమ్యూనిస్టులు పుంజుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా,సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనీయర్ నాయకులు బాలగోని మల్లయ్య, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య,ఊట్కూరి భగవంత, వీరమళ్ళ ముత్తయ్య,శివరాత్రి సమ్మయ్య,కళ్ళెం యాదగిరి,రచ్చ యాదగిరి, జగన్నాథం,ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం జన్మదిన వేడుకలు





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై.నరోత్తం జన్మదినం సందర్భంగా శనివారం బి.దిలీప్ whrpc ఆద్వర్యంలో టపాకాయలు కాల్చి జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం బి.దిలీప్ whrps ఆద్వర్యంలో కుష్టు నివారణ కేంద్రంలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శంకర్, శివరాజ్ పాటిల్, నబి సాబ్, యం.జైపాల్, కె.నర్శింలు, చెంగల్ జైపాల్, జి.జగన్, బాల్ రాజ్, ఇమ్రాన్, సి.యం.అశోక్ రెడ్డి, పెంటన్న, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## 27 న జరిగే సభకు దండులా కదలాలి : కేటీఆర్

- తెలంగాణ భవన్ లో జరిగిన హైదరాబాద్ నగర బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19:**
హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో బీఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు.శని వారం నాడు గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పాల్గొన్నారు అలాగే హైదరాబాద్ లో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని కేటీఆర్ ప్రకటించారు.రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ అన్నారు.ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నా సునీత - వేణు గౌడ్ ల సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 19:**
కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ లోని శ్రీ మాతా మెడికల్ షాప్ ఆర్.ఎం.పి డాక్టర్ కన్నా వేణు-సునీత ల సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. వివాహమై 25 సంవత్సరాలు కావడంతో వారి కుమార్తెలు చేతన రూప (ఎంబిబిఎస్), సారిక రూప లు వారి సమక్షంలో తల్లిదండ్రుల 25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించగా ఈ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై దంపతులకు నూతన పట్టు వస్త్రాలు బహుకరించి ఇలాంటి వివాహ మహోత్సవ వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, కలకాలం చల్లగా ఉండేలా ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా వారిపై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ పసిక నాగిరెడ్డి, కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న గౌడ్,బందారపు రమేష్, అభిషేక్,రాజా,భద్రకాళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి రోడ్లు పక్కన విరిగిన చెట్లను తొలగించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
శుక్రవారం రాత్రి నగరంలో కోరిన భారీ వర్షానికి రోడ్ల పక్కన ఉన్న చెట్లు విరిగి ఉండడంతో హిమాయత్ నగర్ డివిజన్లోని ఓల్డ్ కమీల స్టేట్ నెంబర్ 2 ఫేట్ నెంబర్ 6 మరియు ఇతర ప్రాంతాలలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ ట్రీ కటింగ్ డిపార్ట్మెంట్ వాళ్లకు కలిసి చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ తరపున ఫయాజ్ డ్రైవర్ శంకర్ ఉన్నారు మరియు కాంగ్రెస్ నాయకులు జాకి, జైస్వాల్, బస్తీ వాసులు పవన్, విశాల్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

**వాటర్షెడ్ పథకాలతో ఎనిమిది గ్రామాల స్వరూపాలు మారుతాయి...**

**పది కోట్ల 58 లక్షలతో కోహీర్ మండలంలోని పీచర్యాగడ్ వాటర్షెడ్ పథకం...**

**స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.58 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ...**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ.**





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
నీరు లేనిది మానవ మనుగడ లేదని మానవ మునగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం పీచెర్యాగడ్ గ్రామంలో ప్రధానమంత్రి కృషి పించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 కోట్ల 56 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచభూతాలలో భాగమైన మీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షర్ట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. వర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా కందకాలు చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయ, వ్యవసాయ వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్షెడ్ నిధులను కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయి అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందుకెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నదన్నారు. ఈ వాటర్ షెడ్ ను ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడ్ తో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయి అన్నారు. వాటర్షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఆయా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో కోహిర్ మండలంలోని గొట్టికర్ పల్లిలో వాటర్షెడ్ పథకం చేపట్టినట్లు, ఈ పథకం ద్వారా ఆ గ్రామంతో పాటు 8 గ్రామాల రూప రేఖలే మారిపోయాయి అన్నారు. వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు జరగడంతో పాటు గ్రామాలలోని రైతులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి స్వయం ఉపాధి పథకాలు కూడా లభిస్తాయని, వాటర్షెడ్ పథకాలతో ఈ ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రాంరెడ్డి , కోహిర్ తహసీల్దార్ బాలశంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో కౌడిపల్లి గిరిజన గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కౌడిపల్లి వెలుతురు ఏప్రిల్ 19:**
శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక గిరిజన గురుకుల బాలుర ఇంటర్మీడియట్ కళాశాల, కౌడిపల్లి, మెదక్ జిల్లా విద్యార్థులు శ్రేష్ఠమైన ప్రదర్శనను చూపించారు. ఈ కళాశాలలో చదువుతున్న పి. మధు కుమార్, పి. సాయిరాం, కె. అనిల్ ఉత్తమ పర్సంటైల్‌తో జేఈఈ అడ్వాన్స్ అర్హత సాధించారు అని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో మొత్తం ఐదుగురు విద్యార్థులకు ఐఐటి జేఈఈ కోచింగ్ అందించగా, అందులో ముగ్గురు విద్యార్థులు అడ్వాన్స్‌కు అర్హత పొందడం ఈ విద్యాసంస్థలో ఉన్నతమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

### అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు:

ఎం. మధు కుమార్ - 68.63 పర్సంటైల్
పి. సాయిరాం - 57.43 పర్సంటైల్
కె. అనిల్ - 49.40 పర్సంటైల్

ఈ ముగ్గురు విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కోచింగ్ కోసం ఖమ్మంలో గల గిరిజన గురుకుల ఐఐటి సి. ఓ.ఈ. కళాశాలకు పంపించబడ్డారు. దీనికై గిరిజన గురుకుల విద్యా సంస్థల అధికారులు మరియు మెదక్ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త గంగారాం నాయక్ సహకారం లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హృదయపూర్వకంగా అభినందించారు. విద్యాభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ విద్యాసంస్థ భవిష్యత్‌లో మరిన్ని ఘన విజయాలు సాధిస్తుందన్న ఆశాభావాన్ని ప్రిన్సిపాల్ వ్యక్తం చేశారు.




## కధం తొక్కిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్

- జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు.
- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 19:**
నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఈ .డి ఆఫీస్ ను ముట్టడి చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు, అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించిన కేంద్ర పోలీసు బలగాలు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల కుటుంబం పై మోడీ ప్రభుత్వం విషం చిమ్ముతుందని విమర్శించారు, సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను E.D ఛార్జ్ షీట్ చేర్చడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి కేసులు పెట్టడం అప్రజాస్వామికం అంటూ శివ శరణ్ రెడ్డి మండిపడ్డారు,అలాగే కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. మోడీ అధికార అహంకారంతో ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలను మోడీ తమ రాజకీయ ప్రయోజనాలకుఉపయోగించుకుంటూ ఆ సంస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు... సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం కేవలం బిజెపి రాజకీయ స్వార్థమేనని, E.D CBI లాంటి సంస్థల ద్వారా కేసులు నమోదు చేస్తూ కాంగ్రెస్ నాయకుల గొంతు నొక్కడం సిగ్గుచేటు అన్నారు... త్వరలోనే మోడీ నిరంకుశ పరిపాలనకు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని శివ శరణ్ రెడ్డి తెలిపారు.. E.D - మోడీ - బోడి కేసులకు సోనియా గాంధీ కుటుంబం భయపడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు..

## భూసమస్యలు తీర్చేందుకే భూభారతి

- ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడి

**మెదక్,ఏప్రిల్19( వెలుతురు):**
భూ సమస్యలు తీర్చేందుకే ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. రామాయంపేట రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఉన్న ధరణి అంతా తప్పుల తడక అన్నారు. అది కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబీకులకే ఉపయోగ పడ్డదన్నారు. నేడు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. పదేళ్లలో మెదక్ నియోజక వర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తాను ప్రజలకు కష్టాలు తీర్చేందుకు పనిచేస్తున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజిని ఉన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గ మండలం చేవెళ్ల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు.

## తెలుగు బాష ను కాపాడుకుందాం

తెలుగు బాషా కనుమరుగై పోతున్న ఈ రోజుల్లో తెలుగు నీ ప్రోస్తహించాలిసింది పోయి ఇంటర్ లో ప్రభుత్వ కళాశాల్లల్లో సంస్కృతం ప్రవేశ పెట్టడం శోచనీయం, ఇప్పయికే ప్రయివేట్ కళాశాల్లాల్లో మార్కులకోసం జీవితం లో ఎప్పుడు పనికిరాని సంస్కృతం 90% కళాశాల్లాల్లో బోదిస్తున్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైనా వుంది, ఇంటర్ బోర్డు గవర్నమెంట్ కళాశాల్లాల్లో సంస్కృతం ప్రవేశపెట్టే ఆలోచనని మానుకోవాలి. అంతే కాక ప్రభుత్వం కేజీ టూ పీజీ వరకు తెలుగు భాషని తప్పనిసరి చేసి తెలుగు భాష నీ కాపడాలి



**గుర్రం రమేష్**
రాష్ట్ర అధ్యక్షులు
. ప్రైగ్రేసీవ్ రికాగ్నాయిస్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (PRGTA) ఎంజేపీ విభాగం

# రక్త దాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

## - ఎమ్మెల్యే గాంధీ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19:**
తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు,రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి ,చిన్నారుల జీవితాలలో వెలుగులునింపండి అంటూ ఆయన పిలుపునిచ్చారు, 53 యూనిట్ల రక్తం సేకరణ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్లడ్ సేకరణ కార్య క్రమాన్ని ప్రారంభించారు,వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట వెలుతురు ఏప్రిల్ 19:**
జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాష్ లు శనివారం ఒక పత్రికా ప్రగటనలో తెలియజేసారు. నారాయణ కళాశాల విద్యార్థులు కస్తూరి కార్తీక్ తేజ్ ఆల్ ఇండియా 458వ ర్యాంక్,గిలకత్తుల రుత్విక్ సాయి ఆల్ ఇండియా 1070వ ర్యాంక్, ఎం.శ్రవణ్ కుమార్ ఆల్ ఇండియా 1070వ ర్యాంక్,బి.రిషికేశ్ ఆల్ ఇండియా 3962వ ర్యాంక్ లను సాధించినట్లు తెలిపారు.జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అన్ని కేటగిరిలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను అభినందించారు.అత్యుత్తమ ఫలితాల సాధనలో యాజమాన్యానికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.జాతీయ స్దాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు,సిబ్బంది అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నారాచంద్రబాబు నాయుడు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం




**వెలుతురు,హైదరాబాద్ 19ఏప్రిల్:**
తెలుగుదేశం పార్టీ జా తీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయు డు జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె దశ రథ్ తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ముఖ్య నాయకులతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన నా యకులు ఒకరైన చంద్రబాబు నాయుడు గారి జన్మదినని ఓక సంవ త్సరం పాటు నిర్వహించేలా అధి ష్ఠానవర్గం ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా దశరథ్ అధిష్టానవ ర్గానికి కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో గతంలో దేశం లోనే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న విష యం అధి ష్ఠానవర్గం పరిగణలోకి తీసుకొని వివిధ రాష్ట్రాల్లో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వరకూ ఎంతో ఘనం గా నారాచంద్రబాబు నాయుడు గారి పుట్టిన రోజు వేడుకలు జరపా లని ఈ సందర్భంగా దశరథ్ పేర్కొన్నారు.

# మార్టూరులో భారీగా జిలిటెన్ స్టిక్స్ స్వాధీనం

**బాపట్ల,ఏప్రిల్19( వెలుతురు):**
బాపట్ల జిల్లా మార్టూరు హైవేలో భారీగా పేలుడు పదార్థాల నిల్వలను పోలీసులు గుర్తించారు. స్థానిక మండల స్థాయి వైకాపా నేతకు చెందిన పరిశ్రమ గిడ్డంగిలో వాటిని నిల్వ చేసినట్లు గుర్తించిన నిఘావిభాగం అధికారులు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు టన్నుల కొద్దీ జిలెటెన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా నేతకు గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉండడంతో గ్రానైట్ వ్యాపారం ముసుగులో వీటిని అక్రమ రవాణా చేస్తున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు పదార్థాల నిల్వకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే రహస్యంగా విచరాన చేస్తున్నట్లు సమాచారం.

# స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న తొమ్మిదో వర్ధంతి సందర్భంగా ఆయనకు బీసీ సంక్షేమ సంఘం నివాళులు

## - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి,భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే పేరు కలిగిన ఏకైక వ్యక్తి,తన గురువు ఎన్జీ రంగా ఓడిపోతే తాను గెలిచిన సీటుకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో తన గురువును నిలబెట్టి గెలిపించిన గొప్పవ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు.ఆయన 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు నేటి తరానికి,యువతకు అయన పోరాటం ఒక ఆదర్శం.చైతన్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన గౌతు లచ్చన్న గారి జీవితం మనందరికీ పోరాట స్ఫూర్తిని కలిగించే ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.శ్రీకాకుళం జిల్లాలోని బారువా అనే మారుమూల గ్రామంలోని గౌడ కల్లుగీత కుటుంబంలో పుట్టిన అయన హైస్కూల్ విద్యను మాత్రమే అభ్యసించినప్పటికి, పేరుపొందిన ఉపన్యాసకుడుగా లక్షలాదిమందిని తన ప్రసంగాలతో ఉర్రూతలూగించి,స్ఫూర్తిని రగిలించిన వ్యక్తి.తెలుగు ప్రజలపై స్వాతంత్ర్యానికి పూర్వం,స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ప్రభావితం చేసిన నాయకులలో ఒకరు.దేశం కోసం బ్రిటిష్ వారితో పోట్లాడినా,స్వాతంత్ర్యం అనంతరం రైతుల పక్షాన నిలిచి పోరాడిన,పదవులను తృణప్రాయంగా త్యజించిన అది కేవలం సర్దార్ గౌతు లచ్చన్న గారికే సాధ్యమయ్యింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో బడుగు,బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన,వారిపై ప్రభావం చూపిన నేతల్లో గౌతు లచ్చన్న గారు అగ్రగణ్యులు. యువకుడిగా మొదలైన వారి పోరాటం,జీవితాంతం కొనసాగించిన మహానుభావుడు సర్దార్ గౌతు లచ్చన్న గారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఏ హోదాలో పనిచేసినా తాడిత, పీడిత ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి, ఎప్పుడు బడుగుల పక్షం వహించిన అరుదైన నేత, మన తెలుగు సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న గారు ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి బీసీ సంక్షేమ సంఘం పక్షాన ఘన నివాళులు.

# యాదాద్రి జిల్లా లో రైతుల కష్టాలు

- అకాల వర్షాల బీభత్సం
- తడిసిన ధాన్యం, తల్లడిల్లుతున్న రైతులు

**యాదాద్రి, ఏప్రిల్ 19, ( వెలుతురు)**
యాదాద్రి జిల్లాలో అకాల వర్షాలు అన్నదాతలను కన్నీరు పెట్టిస్తున్నాయి. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతులు కళ్లముందు తమ ధాన్యం తడిసి ముద్దవుతుంటే నిస్సహాయంగా చూస్తున్నారు. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులతో ఒక్కసారిగా విరుచుకుపడిన వర్షం వారి ఆశలను నీరుగార్చింది. అష్ట కష్టాలు పడి పండించిన పంటను అమ్ముకుందామనుకున్న సమయంలో ఈ అకాల వర్షాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ఐకేపీ, పీఏసిఎస్ సెంటర్ లు,మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం కుప్పలపై కప్పిన పట్టాలు బలమైన గాలులకు ఎగిరిపోయాయి. దీంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తమకు నష్టం వాటిల్లకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు 17 శాతం తేమ ఉండేలా వారం రోజుల నుండి కష్టపడి ఎండ పెడితే అకాల వర్షం రైతులను నిండా ముంచింది.. ఈదురు గాలులు,ఉరుములు మెరుపులు లతో వర్షం బీబత్సం సృష్టిస్తుంది..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లైట్లు లేక, గాలికి పట్టాలు కొట్టుకు పోయి, కారు చీకట్లో పాములు, తేల్లు వర్షపు నీటిలో కొట్టుకు ని ధాన్యం రాసుల్లోకి వస్తున్నా తడిసిన ధాన్యం కల్లా ల లో మహిళా రైతులు సహితం తడిసిన బట్టలతో ప్రాణాలు అరి చేతిలో పెట్టికుని తమ ధాన్యం తడిసి పోతుందనే బాధతోనే ఐకేపి, పిఏసి ఎస్ కేంద్రాల్లోనే బిక్కు బిక్కుమనుకుంటూ అక్కడే ఉన్నారు.. ఎవరికి చెప్పుకోవాలో కుడా తెలియడం లేదంటూ మనో వేదన పడుతున్నారు....

# అవిశ్వాసం గెలిచినా.. విశ్వాసం కోల్పోయారు

- మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం
- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు



**విశాఖపట్టణం,ఏప్రిల్19( వెలుతురు):**
గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు- చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు. ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ-సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..

# ఎపిలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**అమరావతి,ఏప్రిల్19( వెలుతురు):**
ఏపీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అమాంతం పెరగడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వాతావరణశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం శనివారం అత్యధికంగా తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు, వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా కాకానిలో 41.6 శాతండిగ్రీలు, అన్నమయ్య జిల్లా కంబాలకుంటలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరిలో 41.4 డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 శాతండిగ్రీలు, నంద్యాల జిల్లా పాములపాడులో 41.2 శాతం డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

- 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి



**అమరావతిఏప్రిల్19( వెలుతురు):**
ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు- శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

# మంత్రులకు తప్పిన ప్రమాదం

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్19( వెలుతురు):**
మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# ధరణి లోపాలను సరిదిద్దిన భూభారతి: కడియం



**జనగామ,ఏప్రిల్19( వెలుతురు):**
రైతుల భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధరణిలోని లోపాలను భూ భారతి ద్వారా సవరించవచ్చ న్నారు. ధరణిలో పేర్లు తప్పు పడినా.. ఏ రకమైన సమస్య ఉన్నా సవరించుకునే అవకాశం లేదన్నారు. సాదాబైనామాలకు కూడా ధరణిలో పరిష్కారం లభించలేదన్నారు.భూ భారతిలో సమస్యలకు పరిష్కారం ఉంది.. అధికారులు మనసుపెట్టి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు బ్రహ్మాండంగా అవగాహన ఉంది కానీ అధికారులనే ట్రైన్ చేయాలని ఎమ్మెల్యే కడియం అన్నారు. రైతులకు బెటర్ సర్వీసెస్ ఇచ్చే ప్రయత్నం చేయాలి కానీ సమస్య పరిష్కారం కాదని తిరిగి పంపించవద్దన్నారు. ఒకప్పుడు కలెక్టర్ మాట అంటే సొల్యూషన్ వచ్చేది... సీఎం కంటే పవర్ ఫుల్ ఉండేది..ఇప్పుడు ఆ వ్యవస్థ కూడా డైల్యూట్ అయిందన్నారు. భూ భారతి ద్వారా సమస్యలు తీరే అవకాశం ఉండడంతో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు కడియం.

## కాలేజీ భవనంపై దూకి విద్యార్థి ఆత్మహత్య




**సూర్యాపేట, ఏప్రిల్19( వెలుతురు):**
కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విధ్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గాజాపై బాంబుదాడి

### - 70మంది పాలస్తీనియన్ల మృతి



**గాజా, ఏప్రిల్19( వెలుతురు):**
ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల పాలస్తీనా ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు-కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతిధి తెలిపారు.

## పట్టాలు తప్పిన గూడ్సురైలు



**తిరుపతి, ఏప్రిల్19( వెలుతురు):**
తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి మండలం జయంపు సమీపంలో శనివారం తెల్లవారుజామున గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడూరు వైపు వెళ్లే రైలుకు గేదెలు అడ్డురావడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కొన్ని గేదెలు మృతి చెందాయి. దీంతో గంటన్నరపాటు- గూడ్స్ రైలు అక్కడే నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో తిరిగి రైలు బయలుదేరింది.

## పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు

- విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ వైవి



**విజయవాడ, ఏప్రిల్19( వెలుతురు):**
సిట్ విచారణ తర్వాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేయడం కలకలం రేపుతోంది. అయితే, సాయిరెడ్డి వ్యాఖ్యలకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.. పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదో రకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కోటరీ ఉందా.. లేదా..? అసలు కోటరీ నడిపిందెవరో ఆయనకు తెలియదా..? అని నిలదీశారు.. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు నాయకులతో, అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు అని స్పష్టం చేశారు.. కోటరీ ఉందో లేదో ఆయనకే తెలియాలన్నారు. ఇక, పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పిందఅని ప్రశ్నించారు. నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పోయానని ఆయనే చెబుతున్నాడు.. అసలు మా పార్టీలో నంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు.. రాబోయే రోజుల్లో కూడా ఉండదని.. మా పార్టీలో 1 నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్ రెడ్డే అని స్పష్టం చేశారు.. కూటమి అధికారంలోకి వచ్చాక మా నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు.. లిక్కర్ స్కామ్ అని భూతద్దంలో పెట్టి చూస్తున్నారు.. భయపెట్టి కొంతమందిని లొంగదీసుకునే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు.. అయితే, అన్నింటి పైనా న్యాయపోరాటం చేస్తామని వైవి స్పష్టం చేశారు.. మా హయాంలో ఎలాంటి స్కామ్‌లు జరగలేదన్నారు.

# కేంద్రంలో కీలక పరిణామాలు...

## ఏం జరుగుతోంది




**న్యూఢిల్లీ, ఏప్రిల్19( వెలుతురు):**
ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్...

**హైదరాబాద్, ఏప్రిల్19( వెలుతురు):**
గతంలో ఎంబీబీఎస్ పాఠ్యపుస్తకాలు, మెడికల్ విద్యను ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇంజినీరింగ్ విద్యలోనూ పలు మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందించడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపడుతోంది. స్థానిక భాషల్లో ఇంజినీరింగ్ పాఠ్య పుస్తకాలను అందించడానికి కసరత్తు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు కూడా. తద్వారా ప్రాథమిక, హైస్కూల్ విద్యను మాతృభాషలో చదువుకుని ఇంజినీరింగ్‌లో ఆంగ్లమాధ్యమంతో ఇబ్బందులు పడుతున్న వారు స్థానిక భాషలోనే చదువుకుని అర్థం చేసుకునేందుకు వీలుకల్పిపస్తోందని ఓ ఇంటర్వ్యూలో AICTE చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన దాదాపు 600 పాఠ్యపుస్తకాలను ఇప్పటికే 12 ప్రాంతీయ భాషలలో తయారు చేసి అప్‌లోడ్ చేశామని చెప్పారు. వీటిలో హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మూడవ, నాల్గవ సంవత్సరం పాఠ్యపుస్తకాలు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.2026 డిసెంబర్ నాటికి 12 భారతీయ భాషల్లో పూర్తి స్థాయిలో ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో త్వరలోనే హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ.. మొత్తం 12 ప్రాంతీయ భాషల్లో బోధనకు



ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన పుస్తకాల రూపకల్పనలో నిమగ్నమయింది. సాంకేతిక విద్యా వ్యవస్థలో భాషా అవరోధాన్ని నివారించడానికి ఏఐసీటీఈ గతంలోనే ప్రాంతీయ భాషలో ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. దేశ వ్యాప్తంగా 18 ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ ప్రోగ్రామ్ కోసం 11 ప్రాంతీయ భాషల్లో 1140 సీట్లను ఏఐసీటీఈ ఆమోదించింది. తొలి ఏడాది 2021-22లో కేవలం 233 సీట్లు, ఆ తర్వాత ఏడాది 2022-23లో 683 సీట్లు, 2023-24లో 928 సీట్లలో విద్యార్థులు చేరారు.ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సుల్లో ప్రాంతీయ భాషల్లో పాఠ్య పుస్తకాలను ఏఐసీటీఈ రూపొందిస్తోంది. ఈ పుస్తకాలను స్థానిక భాషల్లో వేగంగా తర్జుమా చేసేందుకు కృత్రిమమేధ సాయాన్ని తీసుకుంటోంది. దాదాపు 80 శాతం కచ్చితత్వంతో 10 నిమిషాల్లో పుస్తకాన్ని తర్జుమా చేస్తోంది. మిగిలిన 20 శాతం తప్పొప్పులను నిపుణులు సరిదిద్దుతున్నారు. భారత రాజ్యాంగంలో 22 గుర్తింపు పొందిన భాషలు ఉన్నప్పటికీ, నిధుల పరిమితుల కారణంగా ప్రస్తుత దృష్టి 12 ప్రధాన భాషల్లో మాత్రమే అనువదిస్తోంది. అయితే ఈ చొరవ తప్పనిసరి కాదని, వారి మాతృభాషలో చదువుకోవడంలో మరింత సౌకర్యంగా ఉన్న విద్యార్థులకు ఇది ఒక ఆప్షన్ మాత్రమేనని సీతారాం అంటున్నారు. కెనడా, స్విట్జర్లాండ్ దేశాలు ఫ్రెంచి, జర్మన్ వంటి స్థానిక భాషల్లో ఉన్నత విద్యను అందిస్తున్నాయని, ఇదే బాటలో రష్యా, చైనా, జపాన్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను మరింత అందుబాటులోకి తేవడానికి దోహదం చేస్తుందని AICTE చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం వివరించారు.

# కొండా సురేఖ వరుస వివాదాలు

**వరంగల్, ఏప్రిల్19( వెలుతురు):**
కొండా సురేఖ.. మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడే వీడియో వైరల్ అవుతోంది. సెక్రటేరియట్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ పేషీలో సరస్వతి నది పుష్కరాలకు సంబంధించిన యాప్, వెబ్‌సైట్‌ని లాంచ్ చేశారు. దానికి సంబంధించిన ప్రెస్‌మీట్ ముగిశాక.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో ఆవిడ జరిపిన సంభాషణ.. హాట్ టాపిక్‌గా మారింది.మంత్రి మాట్లాడిన అంశంపైనే ఇప్పుడు వివాదమంతా. తన బంధువు బిడ్డ కోసం.. ఓ ఉద్యోగం ఉంటే చూడాలంటూ.. కొండా సురేఖ మాట్లాడిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయ్. ఈ పైరవీ సీన్ అంతా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సహచర మంత్రి.. ఉద్యోగం చూడాలని కోరడం, సరే చేద్దాం.. ఇప్పిస్తానంటూ ఆ మంత్రి కూడా బదులివ్వడంపై.. సోషల్ మీడియాలో డిబేట్ మొదలైంది.తన అన్నయ్య మనవడు ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడని.. ఏదైనా ఉద్యోగం కోసం సిఫారసు చేయాలని కొండా సురేఖ.. తన సహచర మంత్రి శ్రీధర్ బాబుని కోరారు. ఆయన కూడా సరే అంటూ హామీ ఇవ్వడం క్షణాల్లో జరిగిపోయాయ్. ఇదంతా క్యాజువల్‌గా జరిగి ఉంటే ఎలాంటి వివాదం లేదు. ఇష్యూ ఇద్దరు మంత్రుల మధ్యలోనే ఉండిపోయేది. బయటకు తెలియకపోయేది. కానీ.. ఈ సీన్ అంతా అక్కడే ఉన్న కెమెరాల్లో రికార్డ్ అవడం, ఆ క్లిప్ బయటకు రావడం, సోషల్ మీడియాలో వైరల్ అవడంతో.. వివాదంగా మారింది.ప్రెస్‌మీట్ అవగానే.. మంత్రులు మాట్లాడుకున్నారు. అక్కడ కెమెరాలున్నాయనే కనీస అవగాహన కూడా లేకుండా.. మంత్రి తన బంధువులకు ఉద్యోగం కావాలి.. అందుకు మీ రికమండేషన్ కావాలని అడగడంపై.. సోషల్ మీడియా యూజర్లంతా విమర్శలు



గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తమకు కూడా ఉద్యోగాలు కావాలని, మంత్రులు సిఫారసు చేయాలని కామెంట్స్ చేస్తున్నారట. ఈ వ్యవహారం కాస్తా.. కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తీవ్ర చర్చకు దారితీసిందట.ఆ మధ్య.. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమలోనే తీవ్ర దుమారం రేపాయ్. ఆవిడ చేసిన వ్యాఖ్యల్ని.. రాజకీయ నాయకులతో పాటు సినీ ప్రముఖులంతా ముక్తకంఠంతో ఖండించిన పరిస్థితి. ఈ క్రమంలో.. కొండా సురేఖ వ్యాఖ్యలపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేయడం, వివరణ అడగడం కూడా జరిగింది. అప్పుడే.. ఆవిడను మంత్రి పదవి నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపించాయ్. చివరకు.. కొండా సురేఖ తన వ్యాఖ్యల్లో తప్పుంటే వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటన చేశారు. ఇంకా.. ఈ వ్యవహారం కోర్టులో నలుగుతూనే ఉంది. ఈ ఇష్యూ.. కొండా సురేఖకు తలనొప్పిగా మారిందనేది విశ్లేషకుల మాట. అయితే.. ఇదే సమయంలో మంత్రిగారి వ్యవహారం వివాదాస్పదంగా మారడం ఇప్పుడు కొత్తేమీ కాదనే చర్చ కూడా పార్టీలో సాగుతోంది. గతంలో ఆవిడ మాట్లాడిన ఆడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయ్. మనవడి పుట్టినరోజు సందర్భంగా.. ఎవరెక్కువ డ్యాన్స్ చేస్తే వాళ్లకు తాగినంత మద్యం అంటూ చెప్పిన సెల్ఫీ వీడియో కాల్ కూడా వైరల్ అయింది. మొత్తంగా.. మంత్రి కొండా సురేఖ ఏం మాట్లాడినా.. అది వైరల్ అవడం పరిపాటిగా మారుతోందనే చర్చ పార్టీలో నడుస్తోందట.ఆమె వ్యవహారశైలి పదే పదే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుండటంతో.. కొండా సురేఖ గ్రాఫ్ కూడా పడిపోతోందనే చర్చ సాగుతోంది. ఆవిడ పనితీరు కూడా బాగాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయట. ఇప్పటికే.. పలుమార్లు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైన మంత్రి కొండా సురేఖ.. ఇకపై కొంత సంయమనంతో వ్యవహరిస్తే బాగుటుందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.

# శ్రీవారిని దర్శించుకున్న సమంత

## శుభం చిత్రబృందంతో కలిసి రాక



స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు– చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

### అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం

సన్నీడియోల్ హీరోగా గోపీచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా –ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.



# మద్యం మత్తులో కారు డ్రైవ్

## బాబీ సింహా డ్రైవర్ అరెస్ట్





జాతీయ అవార్డు గ్రహీత, తమిళ నటు–డు బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. బాబీ సింహా డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంతో కారు నడపడంతో నియంత్రణ తప్పి వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు కాగా.. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి కారు నడపడంతో పాటు– అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైనందుకు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ప్రమాదం ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా జరిగింది. ఈ సమయంలో బాబీ సింహా కారులో లేరు. చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రైవర్ పుష్పరాజ్ మద్యం మత్తులో ఉండి.. అతివేగం కారణంగా కారు నియంత్రణ కోల్పోయి మూడు మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోరిక్షాలు, ఒక కారును ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో మోటార్ సైకిళ్లపై ఉన్న నలుగురు గాయపడ్డారని.. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా టాక్ పై కల్యాణ్ రామ్ స్పందన

కళ్యాణ్ రామ్ హీరోగా, నూతన దర్శకుడు ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ చిత్రంలో విజయశాంతి, కల్యాణ్ రామ్ ల నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తల్లీకొడుకులుగా వారి నటనకు ప్రశంసలు లభిస్తున్నాయి. చిత్ర విజయోత్సవ మీడియా సమావేశంలో కల్యాణ్ రామ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రంలోని ఒక సన్నివేశం తన కుమారుడికి బాగా నచ్చిందని ఆయన అన్నారు. ఇంతవరకు భారతీయ సినిమాలో తాను అలాంటి సన్నివేశం చూడలేదని తన కుమారుడు చెప్పాడని, ఈ విషయంలో గర్వంగా ఉందని తన కుమారుడు అన్నట్లు కల్యాణ్ రామ్ తెలిపారు.

ప్రేక్షకుల నుంచి ఊహించిన దానికంటే మంచి స్పందన లభించిందని కల్యాణ్ రామ్ పేర్కొన్నారు. శ్రీకాంత్ పోషించిన పాత్రలోని ట్విస్ట్ చాలామందికి నచ్చిందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల పట్ల మన బాధ్యతను గుర్తు చేసే చిత్రమిదని కల్యాణ్ రామ్ తెలిపారు.




# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

## దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు

## థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం – కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు– చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.



# అనుష్క,ప్రభాస్‌లజంట ఫోటోలు

## ఎఐతో రూపొందించినట్లు ప్రచారం

ప్రభాస్– అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు– వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు– తెలుస్తుంది.



# ఓటిటిలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్

ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.







ANJANI PUTHRA

FULL SONG
Lyrics : Parlapalli Rajamouli
Singer : Telu Vijaya
Chorus: Siri & Sravanthi
Music : Rajesh pothuganti
Recording : Amulya Studio
Final mixing : Danala Sreenu
DOP : Madhu Sailla
Editing : Sumanth kumar. B
Producers : Sirisugathri & Sukrutha sharmi

..జై హనుమాన్..

## అమాయక యువతులతో వ్యభిచారం

- గుట్టురట్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్,ఏప్రిల్19( వెలుతురు):**
సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## దుండగుల కాల్పుల్లో భారతీయ యువతి మృతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్19( వెలుతురు):**
కెనడాలో భారతీయుల వరుసగా హత్యకు గురవుతున్నారు. ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఓ భారతీయుడు కత్తి పోట్లకు గురై మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీయురాలు కాల్పుల్లో మృతి చెందింది. భారత కాన్సులేట్ తెలిపిన వివరాల ప్రకారం.. హమిల్టన్‌లోని కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా ఓ దుండగుడు కాల్పులో మృతి చెందింది. రంధవా బస్టాప్ వద్ద వేచి ఉండగా.. రెండు కార్లలో వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. అయితే, అందులోని ఓ బుల్లెట్ మిస్ అయ్యి రంధవాకు తగిలింది. ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు– వైద్యులు ధ్రువీకరించారు. హర్‌సిమ్రత్ రంధవా మతిపై భారత కాన్సులేట్ దిగ్భ్రాం÷–రతి వ్యక్తంచేసింది. మృతురాలి కుటు–ంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.

## ఢిల్లీలో కుప్పకూలిన భవనం

### - నలుగురు మృతి



**న్యూఢిల్లీ,ఏప్రిల్19( వెలుతురు):**
ఢిల్లీలోని ముస్తఫాబాద్ ఏరియాలో శనివారం తెల్లవారుజామున నాలుగు అంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. శిథిలాల కింద దాదాపు రెండు డజన్ల మంది చిక్కుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు కనీసం 14 మందిని రక్షించామన్నారు. శిథిలాల కింద మరింత మంది ఉండే అవకాశం ఉన్నట్లు– తెలిపారు. ఘటన స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

**కడప,ఏప్రిల్19( వెలుతురు):**
వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు– వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడికి భార్య ఈశ్వరమ్మతో పాటు– కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీవో జయ భారతి, ఈసీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## టిడిపి స్క్రిప్ట్ చదువుతున్న విజయసాయి

- మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాస్

**విజయవాడ,ఏప్రిల్19( వెలుతురు):**
మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి నోట టిడిపి పలుకులు వస్తున్నాయని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాస్ సంచలన ఆరోపణలు చేశారు .. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో పాటు విజయవాడలోని సిట్ విచారణ కార్యాలయం దగ్గరకు వచ్చిన కోరుముట్ల శ్రీనివాస్ ఈ వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి మా పార్టీ నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి.. ఆయన టీడీపీ స్క్రిప్ట్ చదువుతున్నాడు అని ఆరోపించారు.. అయితే, వైఎస్ జగన్ కు సన్నిహితంగా ఉండే వారిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిందని విమర్శించారు.. సిట్ కావాలనే ఇదంతా చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలోనే గుడులు, బడుల దగ్గర బెల్ట్ షాపులు పెరిగాయని టీ–డీపీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ చెప్పారని వ్యాఖ్యానించారు.. నేరుగా టీ–డీపీ ఎమ్మెల్యేనే కూటమి ప్రభుత్వం తీరుపై విమర్శలు చేసిన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.. గత ప్రభుత్వంలో లిక్కర్ అమ్మకాలపై కాదు.. సిట్ విచారణ కూటమి ప్రభుత్వంలో లిక్కర్ వ్యాపారంపై చేయాలని డిమాండ్ చేశారు.

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

- ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు
- ఎన్నికను బహిష్కరించిన వైకాపా
- మేయర్ రేసులో పీలా శ్రీనివాస్
- అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్



**విశాఖపట్నం,ఏప్రిల్19( వెలుతురు):**
విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ– మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ– మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ– మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ– మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ– మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ ప్రక్రియ పూర్తయ్యే సరికి గరిష్ఠంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# ఈ- వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు ఆవరోదాలు..

- ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం..
- ఈ- వేస్ట్ సేకరణను ఉద్యమంగా చేపడదాం..కాలుష్యాన్ని నివారిద్దాం..
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ,
- ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్.



**విజయవాడ,ఏప్రిల్19( వెలుతురు):**
ఈ– వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, వీఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టిన్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ– వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ– వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ ఆంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

- జిల్లాకో సైబర్ క్రమో పోలీస్ల స్టేషన్
- గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష



**గుంటూరు,ఏప్రిల్19( వెలుతురు):**
కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలబై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు– ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్చాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com